బీఆర్ఎస్‌లో 350 మంది యువకులు చేరిక

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

దౌల్తాబాద్, జూన్ 25, ప్రభాతవార్త : దౌల్తాబాద్ మండలలోని వివిధ గ్రామాలకు చెందిన 350 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం కొడంగల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారిని కండు వాలతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నా రన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి మరోసారి ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపి గెలిపించాలన్నారు. ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత మోహన్‌రెడ్డి, డైరెక్టర్ భానుప్రకాశ్, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

షాద్‌నగర్, జూన్ 25, (ప్రభాతవార్త) : డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్ భవనంలో డీటీఎఫ్ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు లేకపోవడం 317 జీఓ బాధితులకు న్యాయం చేయకపోవడం పీఆర్సీ గడువు ముగుస్తున్నందున కమిటీ వేసి ఐఆర్ ప్రకటించడంపై ఎదురు చూడటం తదితర సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. అక్టోబరులో జరుగనున్నా మహాసభలకు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, మహిళలు, కార్మికులు, రైతులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కిష్టప్ప, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జునరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు కురుమయ్య, ఫరూక్‌నగర్ మండల కన్వీనర్ రవీంద్రనాథ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అర్జునప్ప, కొత్తూరు డీటీఎఫ్ నాయకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా మారుతున్న జిల్లా రాజకీయాలు

మూడు పార్టీలకు ఫిరాయింపుల భయం
జులైలో ప్రధాన పార్టీలను వీడనున్న రాజకీయ నాయకులు

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదారబాద్ జూన్ 25 (ప్రభాతవార్త) త్వరలో జరగనున్నా శాసన సభ ఎన్నికల దృష్ట్య ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు క్షణ క్షణం ఉత్కంట భరితంగా కొనసాగుతుంది. తమ పార్టీలో ఎవ్వరు ఉంటారో ఎవ్వరు పోతారో కూడా తెలియని అయోమయ పరిస్థితులను గడుపుతున్నారు. జిల్లాలో ఈ సారి అధికార బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రేస్, బిజెపి పార్టీల మధ్యనే ప్రధానంగా పోటి కొనసాగుతుందని ప్రచారం జరుగుతున్నప్పటికి, బిఎస్పి, కమ్యునిస్టు పార్టీలు కూడా రంగారెడ్డి జిల్లాలో తమకు బలం ఉన్న నియోజకవర్గాల్లో అభ్యర్థులను రంగంలోకి దింపడానికి శ్రీకారం చుట్టినట్లు సమాచారం.ఇక ప్రధాన రాజకీయ పార్టీలు బిఆర్ఎస్,కాంగ్రేస్, బిజెపి పార్టీలకు ఎన్నికల సమయంలో పార్టీలోని కొంతమంది సీనియర్లు పార్టీ ఫిరాయిస్తారనే ప్రచారంతో అన్ని పార్టీల అభ్యుర్థులకు భయం చుట్టుకుంది.ఈ మూడు ప్రధాన పార్టీలో సీనియర్లు కొంతమంది గతకొంత కాలంగా పార్టీ మారు తారనే వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఈసారి అన్ని పార్టీల అభ్యర్థులు కూడా గట్టి పోటిని ఎదుర్కోంటారనే ప్రచారంతో అన్ని పార్టీల నాయకులు నియోజకవర్గాల వారిగా ఏలాంటి వ్యూహాలను అనుసరించాలనే విషయంలో తర్జన భర్జనలు పడుతున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ అధికార కార్యక్రమాలతో ప్రజలోకి తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలతో ముందుకు సాగుతున్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు దగ్గరపడుతున్నా సంధర్భంగా 20 రోజులుగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలతో ప్రతి రోజు నియో జకవర్గాలోని ఆయా మండలాలు,మున్సిపాల్టీలు, పట్టణ కేంద్రాలు నియోజకవర్గాల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సభలు సమా వేశాలు నిర్వహించారు. స్థానికంగా ఆయా కులాలవారిగా కుల వృత్తుల వారిగా ప్రభుత్వం అందిస్తున్న రుణాలు సబ్సిడీలు గురించి వివరించారు. ఎస్సీ,ఎస్టీ, బిసి కులాల వారికి ప్రభుత్వం సబ్సిడీలతో కూడిన పథకాలను ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారులు ప్రజలకు గుర్తు చేశారు.అంచలవారిగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభు త్వ పథకాలు అందే విదంగా చూస్తామని ఎమ్మేల్యేలు ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇక కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేఖంగా జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేసి కేసిఆర్ ప్రభుత్వం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని విమర్శలు,ఆందోళనలు, ధర్నాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో కాంగ్రేస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహించింది.

బిజెపి పార్టీ కూడా జిల్లాలో పలు అంశాల మీదా నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారంకోసం ఆందోళనలు, ధర్నాలు,రస్తా రోకొలతో పార్టీలో నాయకులు, కార్యకర్తలు ఉరుకులు పరుగులతో జిల్లాల్లో దూకుడుగా ఉంది.బిఎస్పి, కమ్యునిస్టు పార్టీలు గ్రామీణ ప్రజల కోసం బస్సు యాత్రలు, దీక్షలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న రంగారెడ్డి జిల్లా లో రాజకీయాలు మాత్రం గత నెల రోజులుగా వాడి వేడిగా ఉత్కంటగా భరింతంగా మారుతున్నాయి.శాసన సభ ఎన్నికల వేళా బిఆర్ఎస్ కాంగ్రేస్, బిజెపి ఈ మూడు పార్టీల్లో ఎవ్వరు ఎటు పరుగులు తీస్తారో అంటు మండలాలు, నియోజకర్గాల వారిగా మేదావులు రాజకీయ నిపుణులు, మేదావులు చర్చికోవడం, గెలు పోటమిలపై సమీక్షించుకుంటున్నారు.జులై నెలలో జిల్లాల్లో అశక్తికర రాజకీయ సమీకరణలు చోటు చేసుకోనున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక గులాబీ జెండా
చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త: కోట్ల గొంతుకలను ఏకం చేసిన జెండా, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక గులాబీ జెండా అని చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా గోపాల్‌చారి ఎన్నికైన సందర్భంగా ఆదివారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కొండకల్ క్రాస్ రోడ్డులో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖచ్చితంగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. 9 ఏండ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఏ రాష్ట్రంలోలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలు గ్రామంలో బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, శంకర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ ఎస్.ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు మన్నె లింగం ముదిరాజ్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాణం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ : ఎమ్మెల్యే



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు.

కొందుర్గు, జూన్ 25, (ప్రభాతవార్త) : అంటరాని తనం, పేదరిక నిర్మూలనతో పాటు అనగారిన కులాల అభివృద్ధి కోసం పాటు పడి భారత రాజ్యాంగా నిర్మాణం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అం బేద్కర్ అని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కారించారు. అనంతరం విగ్రహా దాత కంట్రాక్టర్ కె.కృష్ణను సన్మానించి అభినందించారు. యువకులు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తర్వాత రేగడి చిల్కమర్రి, ముట్పూర్, చుక్కపేట, రాంచంద్రాపూర్, దేవాలయాలకు దూప దీప నైవేద్యాల కోసం ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రోసిడింగ్ కాఫీలను పూజారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, లింగంగౌడ్, కుమ్మరి బాల్‌రాజ్, నరేందర్, నాయకులు దామోదర్‌రెడ్డి, వంకాలయ నారాయణరెడ్డి, ప్రేమ్‌కుమార్, రాంరెడ్డి, వజ్రలింగం, అబ్దుల్ కలామ్, దర్గా రాంచందర్, రెడ్డి నర్సింలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈరపురం యాదయ్య, ప్రకాష్, నర్సింహ్మ, కృష్ణయ్య, రాములు,ఆగిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుతో పాటు మిషన్‌భగీరథ పైప్‌లైన్ ధ్వంసం

అదనపు కలెక్టర్‌కు, పోలీసులకు ఫిర్యాదులు
నివాసాలుంటున్న వారు ప్రశ్నిస్తే దాడులు

శామీర్‌పేట, జూన్ 25, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని సిలబ్రిటీ పరిధిలోని ఆరంజ్‌బౌల్ వైపున నుంచి విలాస్‌ల్‌కు వెళ్లె రోడ్డును జెసిబితో కొందరు ధ్వంసం చేశారని, అదే విధంగ విలాస్‌లకు వరకు ఉండే మిషన్‌భగీరథ త్రాగునీటి పైప్‌లైన్‌ను కూడ మధ్యలో ధ్వంసం చేశారని, రోడ్డు పక్కన ఉన్న పలు చెట్లను కూడ తొలగించారని, ఎందుకు రోడ్డును,పైప్‌లైన్ ధ్వంసం చేస్తున్నారని,చెట్లను ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తే వ్యవసాయ భూమి అంటూ దాడులు చేస్తున్నారని సిలబ్రిటీ విలాస్ ఓనర్స్ కమిటీ వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఇరవై ఏళ్ల నుంచి నివాసాలు ఉంటున్నామని గ్రామపంచాయతీ నుంచి అనుమతి ఉన్న వెంఛర్ పబ్లిక్ రోడ్డుగా ఉందని దాన్ని ఆ రోడ్డును జెసిబితో ధ్వంసం చేశారని, మిషన్‌భగీరథ ద్వార త్రాగునీటి కోసం వేసిన పైప్‌లైన్‌ను ధ్వంసం చేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట సిలబ్రిటీ విలాస్ ఓనర్స్‌మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటీవ్ మెయింటనెన్స్ సొసైటీ లిమిటెడ్ కమిటీ చైర్మన్ ఎం.రాజశేఖరయ్య, వైస్‌చైర్మన్ వి.శ్రీరంగరావు, జనరల్ సెక్రటరీ వి.అశోక్, జాయింట్ సెక్రటరీ ఎం.బలవంత్‌రెడ్డిలు ఈ విషయంపై విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంపై ఈ నెల 18న శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, మళ్లీ 25న వెళ్లి ప్రశ్నిస్తే మహేశ్‌రెడ్డితో పాటు మరి కొందరు దాడి చేశారని వారు ఆరోపించారు. ఈ విషయంపై మళ్లీ పోలీసులకు 25న ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అయితే శామీర్‌పేట సిలబ్రిటీ పరిధిలో పలు వెంఛర్‌లు ఉండి సుమారు వెయ్యి వరకు ప్లాట్లు ఉన్నట్లు, విలాస్‌లుగ ఉన్న గ్రేటెడ్ కమ్యూనిటీలో సుమారు 84ప్లాట్లు ఉండి సుమారు 64మంది వరకు ఇళ్లు నిర్మించుకుని నివాసాలుగ ఉంటున్నట్లు తెలిపారు. అయితే 1994లో శామీర్‌పేట గ్రామపంచాయతీ నుంచి వెంఛర్ ఏర్పాటు జరిగిందని, 2003సంవత్సరంలో ఆ వెంఛర్ డవలప్ జరిగి రోడ్డు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు జరిగినట్లు, గ్రామపంచాయతీకి వెంఛర్ రెన్యూవల్‌కు 2003సంవత్సరంలో సుమారు 26వేల600రూపాయలు వెంఛర్ వారు ఫీజు కూడ చెల్లించినట్లు తెలిపారు. అయితే విలాస్‌లలో నివాసం ఉంటున్న వారి కోసం సిలబ్రిటీ పరిధిలో రెండు వైపుల రోడ్లు వేశారని, అయితే ఆరంజ్‌బౌల్ వైపున రోడ్డును ఇటీవల కొందరు ధ్వంసం చేశారని, విలాస్‌లలో నివాసం ఉంటున్న వారిగ సుమారుగ రెండేళ్ల క్రితం 45లక్షల రూపాయలు మిషన్‌భగీరథ త్రాగునీటి కోసం చెల్లించినట్లు, ఆ పైప్‌లైన్ ద్వారా త్రాగునీరు అందుతుందన్నారు. ఈ పైప్‌లైన్‌ను ధ్వంసం చేశారని నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. రోడ్డు పక్కన ఉన్న చెట్లను కూడ తొలగించారని అన్నారు. ఈ విషయంపై ముందుగా శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు అన్నారు. ఆ తరువాత గ్రామపంచాయతీ కార్యదర్శికి, తహసీల్దార్‌కు, జిల్లా అదనపు కలెక్టర్‌కు కూడ ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు. దరణిలో వ్యవసాయ భూమిగ వస్తుందని అంటున్నారని, అయితే ధరణి రాక ముందే వెంఛర్‌లో రోడ్డు ముందు నుంచి ఉందని అన్నారు. విలాస్‌ల వారికి యధావిధిగా రోడ్డు ఉండాలని, త్రాగునీటి పైప్‌లైన్ ఉండాలని కోరుకుంటున్నట్లు మా విలాస్‌ల వారికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను,సంబంధిత అధికారులను, పోలీసులను కోరుతున్నట్లు వారు తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న సిలబ్రిటీ విలాస్ కమిటీ చైర్మన్ రాజశేఖరయ్య, జనరల్ సెక్రటరీ అశోక్, శ్రీరంగరావు,ఎం.బలవంతరెడ్డిల

రాష్ట్రషంలో నియంత పాలనను అంతమొందించేంత వరకు నిద్రపోము

వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి

పూడూరు. జూన్ 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలనను అంతమొందించేంతవరకు నిద్రపోమని వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని పూడుగుర్తి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ జెండావిష్కరణ అనంతరం ఆ గ్రామానికి చెందిన పూడూరు పిఎసిస్ డైరెక్టర్ హెచ్ వెంకటయ్యతోపాటు 30 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే టి రామ్మోన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారం చేపట్టి 9 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం, నిరుపేదలకు గతంలో ఇస్తామన్న ఇండ్లు,మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతుందని,తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఏఐసిసి అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రూ.2 లక్షల కుణమాఫీతోపాటు భూమిలేని పేదలకు రూ.12వేల ఆర్థికసాయం ఇస్తామని వివరించారు.రైతు ఆత్మహత్యలకు కారణభూతమైన ధరణి పోర్టల్‌ను రద్దుచేస్తామని,రైతుబంధు పేరు మార్చి ఇందిరమ్మ భరోసాగా నామకరణం చేస్తామని తెలిపారు. ఇంటిలో ఒక్కరికే వస్తున్న వృద్ధాప్య పించిన్‌ను భార్య,భర్తలు ఇద్దరికి వచ్చే విధం చగా చూస్తామని హామీ ఇచ్చారు. టిపిసిసి కార్య దర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,పూడూరు మండల పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎన్కెపల్లి ఎంపిటిసి సురేందర్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, శకీల్, మండల పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, రవీందర్,అంజయ్య, నర్సింలు, సల్లావుద్దీన్, దర్శన్ వీరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేస్తున్న డిసిసి అధ్యక్షుడు రామోహన్‌రెడ్డి తదితరులు

నిధుల దుర్వినియోగం కేసులో పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్
ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయన్‌రెడ్డి

నిధుల దుర్వినియోగం కేసులో విచారణ చేపడుతున్న డిపిఓ

పెద్దేముల్, జూన్ 25, ప్రభాతవార్త: చెక్కులు పోర్జరి చేసి నిధులు దుర్వినియోగం చేసిన కేసులో పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కమ్రోద్దిన్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయన్‌రెడ్డి జూన్ 24 నాడు ఉత్వర్వులు జారీ చేసినట్లు యంపిడిఓ లక్ష్మయ్య తెలిపారు. మంబాపూర్ గ్రామ పంచాయతీ విడబ్లుఎస్‌సి ఖాతా నుంచి రూ. 10,20 లక్షలు పంచాయతీ కార్యదర్శి దుర్వినియోగం చేసినట్లు ఏప్రిల్ 26, 2023 నాడు సర్పంచ్ పిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామ ఆర్గనైజెషన్ అధ్యక్షుని సంతకం పోర్జరి చేసిన పంచాయతీ కార్యదర్శిపై పిర్యాదు చేయగా, 29 ఏప్రిల్ నాడు జిల్లా పంచాయతీ అధికారి తరున్ కుమార్ విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి కమ్రోద్దిన్ పోర్జరి చేసిన చెక్కు లు తేది సెప్టెంబర్ 9, 2022, చెక్ నెంబర్ 797288 రూ. 340000, సెప్టెంబర్ 19,2022 చెక్‌నెం,797289 రూ.80000, అక్టోబర్ 25,2022 చెక్ నెంబర్ 797300 రూ.300000, డిసెంబర్ 8, 2022 చెక్ నెం,797299 రూ.200000, డిసెంబర్ 8,2022 చెక్ నెం,797291 రూ.100000 మొత్తము రూ.10,20000ల నిధులను దుర్వినియోగం చేసినట్లు ఉన్నతాధికారుల విచారణలో తేలింది. దీంతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ పంచాయతీ కార్యదర్శి కమ్రోద్దిన్‌ను సస్పెన్షన్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు యంపిడిఓ తెలిపారు.

సమస్యల వలయంలో నాగారం మున్సిపాలిటీ

మొద్దు నిద్రలో మంత్రి మల్లారెడ్డి
రాంపల్లి మహాదీక్షలో టిపిసిసి అధికార ప్రతినిధి

కీసర,జూన్25,ప్రభాతవార్తః సమస్యలతో నాగారం మున్సిపాలిటీ కొట్టుమిట్టాడుతుంటే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మొద్దు నిద్రలో ఉన్నారని టిపిపిపి సీనియర్ అధికారి ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు.ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మహాదీక్షను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. చర్లపల్లి, కరీంగూడ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రేడియల్ రోడ్‌గా మార్చి జిల్లా పరిషత్ నుండి ఆర్అండ్‌బికి మార్చామన్నారు. కానీ నేటి వరకు ఈ రోడ్డు అభివృద్దిని పట్టించుకోని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.నాగారం నుంచి రాంపల్లి మీదుగా ఘట్‌కేసర్ వరకు ఉన్న రహదారి కూడా పెరిగిన జనాభాకు అనుగుణంగా వెడల్పు చేయకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వరుస ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.పైన కేసీఆర్ కుటుంబం,ఇక్కడ మంత్రి మల్లారెడ్డి కుటుంబం బాగుపడటం తప్ప ప్రజలు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.మంత్రి మల్లారెడ్డి ఇప్పటికైనా మొద్దు నిద్ర వదిలి నియోజకవర్గంలో ప్రజల పీడ విరగడవుతుందన్నారు.నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి మీరంతా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుటుందన్నారు. మహదీక్ష అనంతరం దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర జంగయ్యయాదవ్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏబి బ్లాక్ అధ్యక్షులు పోచయ్య,వేముల మహేష్‌గౌడ్, నాగారం మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల్ల లత కుమార్, కౌన్సిలర్లు పంబల్ల సరిత రమేష్,పంగ హరిబాబు,టిపిసిసి మహిళా కార్యదర్శి పాలడుగుల పద్మ,ఎస్టీసెల్ అధ్యక్షులు కొత్త సుశాంత్‌గౌడ్, నానావత్ సురేష్‌నాయక్,జిల్లా నాయకులు గౌడవల్లి బాల్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ సమన్వయ కమిటీ సభ్యులు భూషణం,మాజీ ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి,మహంకాళీ దేవాలయ చైర్మన్ మీసాల మల్లేష్,గోదుమకుంట ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఓం ప్రకాష్‌గౌడ్, నాయకురలు శ్రీశైలం, శైలజా మల్లేష్, సోమిరెడ్డి, విగ్నేష్, సతీష్‌గౌడ్, అరవింద్ గౌడ్, పరమేష్, బలరాం, భూమయ్య, బాలరాజు, అంజయ్య, నరేందర్, కందాడి శివరాంరెడ్డి, దేశం పరమేష్‌గౌడ్,చీర కుమార్, క్రిష్ణరెడ్డి, సహదేవ్‌గౌడ్,గోవర్ధన్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్,శంకర్, నర్సింగ్, సంజీవరెడ్డి, ప్రవీణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మహదీక్షలో మాట్లాడుతున్న హరివర్ధన్‌రెడ్డి

నేడు ఏబివిపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

చేవెళ్ల, జూన్ 25 ప్రభాతవార్త: అఖిల భారత విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26 సోమవారం జరిగే రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని పాఠశాలల యాజమాన్యాలకు ఏబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ బంద్ నోటీసులు అంద జేశారు. చేవెళ్ల నగర ఏబివిపి కార్యదర్శి శివ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభమై రెండు వారాలు అవుతున్నా ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడి, తదితర అంశాలపై బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

ఉరివేసుకుని హెడ్‌కానిస్టేబుల్ మృతి

శంకర్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త: వ్యక్తిగత కారణాలతో హెడ్ కానిస్టేబుల్ మీసాల మాణిక్యం (52) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంగారెడ్డిలోని ఆయన నివాసంలో ఆదివారం ఉద యం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన మీసాల మాణిక్యం సంగారెడ్డిలోని అయ్యప్ప కాలనీలో నివాసం ఉంటూ సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే వాడు. కాగా ఇటీవల హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది సైబరాబాద్ పరిధిలోని మోకిల పోలీస్ స్టేషన్‌కు ఈ నెల 10న బదిలీపై వచ్చారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు చెబుతున్నారు.

పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి

మెహిదీపట్నం, జూన్ 25, ప్రభాతవార్త : ముదిరాజ్ కులస్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై పభుత్వం వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు ఎమ్మెల్సీ పదవినుండి బర్తరఫ్ చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బండారి వెంకటేష్ డిమాండ్ చేశారు. హుజూరాబాద్‌కు చెందిన ఓ జర్నలిస్టుపై దాడి చేయడంతో పాటు అతని కులంపేరుతో దూషించడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం కార్వాన్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గుడిలమ్మాపూర్‌లోని వివేకానంద చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బండారి వెంకటేష్ మాట్లాడుతూ...పాడి కౌశిక్‌రెడ్డి కులం దుహంకారంతో మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్రంలో పాడి కౌశిక్‌రెడ్డి తిరగనివ్వమని హెచ్చరించారు. అనంతరం వివేకానంద చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట నాయకులు చంద్రకాంత్, ముఖేస్, అక్కెర శకంర్ ముదిరాజ్, బండారి నర్సింహ్మ, స్నేహపతి, క్రిష్ణ, హనుమంతు, రాజు, గిరిలు ఉన్నారు.

సేవా సుపరిపాలన పేదల సంక్షేమం దిశగా బిజెపి

మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

అభివృద్ధిపై రూపొందించిన ఇంటింటికి బిజెపి కరపత్రాలను చూపిస్తున్న మాజీ మేయర్ బండకార్తికచంద్రారెడ్డి, నాయకులు

తార్నాక, జూన్ 25 ప్రభాతవార్త: సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమం దిశగా బిజెపి పాలన కొనసాగుతుందని మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి పేర్కొన్నా రు. శాంతినగర్, లాలాపేట్ లక్ష్మినగర్ తదితర ప్రాంతాల్లో శక్తికేంద్రం ఇంచార్జి టెంపుల్ సాయి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకురాలు బండకార్తిక చంద్రారెడ్డి బిజేపి పాలనలో కొనసాగుతున్న అభివృ ద్ధి పనులపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ బిజేపీకి మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా కార్తికరెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడకి వెళ్లినా సమస్యలే దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండచంద్రారెడ్డి, సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, బండ శివారెడ్డి, జిల్లా కార్యదర్శి వీరన్న, లడ్డు, సంతు, కురపాటి శ్రావణ్, రామువర్మ, విజయలక్ష్మి, శోభ, అనసూయ, పద్మ, జానయ్య, వేణు, లక్ష్మి, అశోక్, రాహుల్, పడాల శ్రీనివాస్, ప్రభు, సూర్య, ఓం, వేణు, రవి, ప్రకాష్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం కరువైంది

యాదవ విద్యావంతుల వేదిక

ప్రసంగిస్తున్న యాదవ విద్యావంతుల వేదిక నాయకులు

చిక్కడపల్లి, జూన్ 25 ప్రభాతవార్త: రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో యాదవులకు తగిన ప్రాతినిధ్యం కల్పించని రాజకీయ పార్టీలకు ఓట్లు వేసేప్రసక్తే లేదని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. 'సీట్లు-వాటా-ఆర్థిక వాటా-రాజ్యాధికారం అంతిమ బాట' అంశంపై పలు సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలకాని వెంకట్ మాట్లాడుతూ నేలపై యాదవ్, యాదవ ఉపకులాల జనాభా 18శాతం ఉందని, కాగా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీలు యాదవ, యాదవ ఉపకులాలకు 22 ఎమ్మెల్యే స్థానాలు, 7 ఎమ్మెల్సీ, 5లోకసభ స్థానాలు, రాజ్యసభ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆర్‌టిఐ మాజీ చీఫ్ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, ద్రవిడ దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణారావు, కోన గురవయ్య, సినీనటీ కరాటే కల్యాణీ, డాక్టర్ కాలువ మల్లయ్య, చింతల రవీంద్రనాథ్, ఉడుత రవీందర్, మన్మోహన్ యాదవ్, పాచబోయిన శ్రీహరి, సిద్ది రమేశ్, మేకల రాములుయాదవ్, నోముల సైదులు, ఆవుల మంజులత, దాసరి శ్రీనివాస్, డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్, రమేశ్‌యాదవ్, ఆర్ఎన్.గౌతమ్ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్‌ఫండ్ పేద వర్గాలకు వరం లాంటిది: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బాధితుడినికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణి చేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త : అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం పేదవర్గాలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఒక వరంలాంటిదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. ప్రమాదకర వ్యాధులతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామని చెప్పారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్నవారిలో ఎ.కల్యాణి, ఎ.లక్ష్మీ, జె.శేషగిరి, జి.మేఘమాల, ఆర్.రాధామణిలకు రూ.2.68లక్షల విలువగల చెక్కులు అందజేశారు.

వంట కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలి

సైఫాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు పి.ప్రేమ్‌పావని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జులై 10వ తేదీ నుంచి వేలాది మంది కార్మికుల నిరవధికంగా సమ్మె చేస్తారని, 7వ తేదీ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తారని, 13వ తేదీన 'చలో హైదరాబాద్' ఆందోళన కార్యక్రమం చేపడతారని వారు హెచ్చరించారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన వంట కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ వంటకార్మికులకు ప్రభుత్వం రోజుకు కేవలం 33 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ వారి శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నదని ఆరోపించారు. దీంతో కార్మికులు అనేక పోరాటాలు చేయడంతో ప్రభుత్వం గత ఫిబ్రవరి మాసంలో వీరికి వేతనాలు నెలకు 3వేల రూపాయలుగా పెంచుతూ జివొ నెంబరు 8ని విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాయకులు జంపాల రవీందర్, కుంటాల రాములు, రామ్మూర్తి, ప్రసాద్, రామకృష్ణ, ముంతాజ్, లక్ష్మణ్, మాధవి, సాయిలు పాల్గొన్నారు.

మద్యాన్ని అక్రమణ రవాణా చేస్తే సహించేది లేదు

కంటోన్మెంట్,జూన్ 25 ప్రభాతవార్త: రైల్‌లో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ కె.ఏ.బి.శాస్త్రి ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ అనీల్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు పవన్ కుమార్, సికింద్రాబాద్ ఎక్సైజ్, రైల్వే పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ స్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఎస్.ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి ఢిల్లీ నుంచి 114 మద్యం బాటిళ్లను తీసుకువస్తుండగా ఎక్సైజ్,రైల్వే పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని విచారించగా గత 6 నెలల నుంచి మద్యం బాటిళ్లను ఢిల్లీ నుంచి అక్రమంగా హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు ఒప్పొకున్నాడు. దాదాపు రూ.2 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావ్ తెలిపారు. మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నవనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు శివజ్యోతి, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, నిజాముద్దీన్,వనిత, సంగీత పాల్గొన్నారు.

చెన్నైలో జాతీయ సాంకేతిక పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, జూన్ 25 ప్రభాతవార్త: చెన్నైలో సొసైటీ ఆఫ్ ఆటోమోబైల్ ఇంజనీర్స్ (ఎస్ఎఇ) ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సాంకేతిక పోటీల్లో హైదరాబాద్ శివార్లలోని నాదర్‌గుల్‌కు చెందిన ఎంవిఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి అవార్డులు సాధించారు. దేశంలోని ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 80 ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఎంవిఆర్ ఎస్ కాలేజీ విద్యార్థులు తమ ప్రతిభతో నాలుగు అవార్డులు సాధించారు. అయితే జాతీయ స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచి అవార్డులు సాధించిన విద్యార్థులను మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కెపి శ్రీనివాసరావు, సెక్రటరీ కె.కృష్ణకుమార్, కోశాధికారి జె.సుధాకర్, కార్యవర్గ సభ్యులు ఎంవి వాసుదేవరావు, ప్రిన్సిపాల్ కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌జిఎస్ మూర్తి అభినందించారు.

అమ్మవారిని వేడుకుంటే కోర్కెలు నెరవేరుతాయి : శ్రీగణేష్

కంటోన్మెంట్,జూన్ 25 ప్రభాతవార్త: కంటోన్మెంట్ లాల్‌బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాలి అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. లాల్‌బజార్ చౌరస్తాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాలి అమ్మవారి ఆలయంలో ఆదివారం పంచనదుల నీటితో అభిషేకం, 108 కలశాలతో నిర్వహించిన ప్రత్యేక పూజలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేందర్ రెడ్డి, నాయకులు భక్త నిరంజన్, గణేష్, శర్మ, పృథ్వీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడకూడదు

తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.దయాకర్

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ప్రసంగిస్తున్న ఎస్ఐ దయాకర్

కంటోన్మెంట్, జూన్ 25 ప్రభాతవార్త: శాంతి భద్రతల పరిరక్షణకు,నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని, అందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. దయాకర్ తెలిపారు. ఆదివారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో యూత్ వెల్ఫేర్ విజ్ఞప్తి మేరకు తుకారాంగేట్ పోలీసులు బస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కుటుంబంలో జరిగే చిన్న చిన్న గొడవలతో క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడకూడదన్నారు. బస్తీలో కొందరు వ్యక్తులు అసాంఘీక కార్ యకలాపాలకు పాల్పడుతూ గొడవలు సృష్టిస్తున్నారని, అదే విధంగా బస్తీ ప్రధాన రోడ్డు మార్గంలో తాగుబోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందు వల్ల బస్తీలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతో పాటు సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాబు,ప్రధాన కార్యదర్శి ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు నర్సింగ్‌రావ్, కె.బాబు, కోశాధికారి ప్రశాంత్, సలహాదారులు ఇప్పల రాములు, పరశరామ్, జోబి బ్రదర్స్, వెంకటయ్య, భాస్కర్, బిజెపి నాయకుడు చిన్నవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నోట్ పుస్తకాలు పంపిణి చేస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

సికింద్రాబాద్, జూన్ 25 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం పార్సిగుట్ట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్‌ల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను, పెన్నులు, పెన్సిల్ బాక్స్‌లు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు కనకయ్య ముదిరాజ్, ఆధ్యక్షత వహించగా బీజేపీ ప్రధానకార్యాదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాదర్శి నాగేష్‌ముదిరాజ్, ఫౌండర్, ఆర్గనైజర్ మధు ముదిరాజ్, హనుమంతు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్, అరుణ్, శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.

క్రీడోత్సవం నిర్వహించడం శుభ సూచకం

పద్మశ్రీ బ్యాట్మింటన్ క్రీడాకారుడు కిడంబి శ్రీకాంత్

క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేస్తున్న శ్రీకాంత్

అల్వాల్, జూన్ 25 ప్రభాతవార్త: క్రీడోత్సవాలు నిర్వహణ ద్వారా యువ క్రీడాకారుల నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని పద్మశ్రీ బ్యాట్మింటన్ శ్రీడాకారులు కిడంబి శ్రీకాంత్ పేర్కొన్నారు. భారతీయ జనతాపార్టీ జాతీయ కోశాధికారి సాయి నిర్వహించిన టీం సాయి స్పోర్ట్స్ ఉత్సవ్‌లో బాగంగా బొల్లారంలో జరిగిన బ్యాట్మింట్ పోటీలు విజేతలకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న టీం సాయి బృందాన్ని ఈ సందర్భంగా శ్రీకాంత్ అభినందించారు. యువతను తాము ఎంచుకున్న క్రీడా రంగంలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, సీనియర్ నేతలు దండుగుల వెంకటేష్, హనుమంతరావు, మదుసూధన్ రెడ్డి, రవి కిరణ్, అజిత్, సాయి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయిని మహంకాళి ఘటాల ఊరేగింపును ప్రారంభించిన మంత్రి

ఘటానికి అలంకరించే ఆభరణాలను అందజేస్తున్న మంత్రి తలసాని

బేగంపేట్,జూన్25 ప్రభాతవార్త: ఆషాఢమాసం భోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద డప్పు చప్పుళ్ళు, పోతురాజుల నృత్యాల నడుమ మంత్రి ఘాటాల ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయల ఈఓ మనోహర్‌రెడ్డి, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి సమావేశం

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త: అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి సర్వ సభ్య సమావేశం ఆదివారం నాడిక్కడ జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గం పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. సమితికి ముఖ్య సలహాదారులు, చైర్మన్‌లు, వైస్-ఛైర్మన్, ఫైనాన్స్ కమిటి ఛైర్మన్‌లను ఎన్నుకోవడం జరిగింది. బోనాలు పండగ తరువాత బుర్జుగల్లిలోని హనుమాన్ దేవాలయం పునర్ :నిర్మాణం చేపట్టడం, 5 మెన్ కమిటి వేసి వారి సూచనలకు అనుగుణంగా నూతన సభ్యత్వం విధివిధానాలను రూపొందించుకోవడం జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు. ముఖ్య సలహాదారులుగా మాజీ ఎంపి వి.హనుమంతరావు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఛైర్మన్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఛైర్మన్‌గా పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్-ఛైర్మన్‌గా గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్‌గా పంజాల గిరిధర్‌గౌడ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పంజాల గిరిధర్‌గౌడ్ అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, రంగంపల్లి రాజు, బింది మల్లికార్జున్‌గౌడ్, చెంగలి సుధాకర్, దొమకొండ కిషోర్, గడ్డం శ్రీధర్‌గౌడ్, మోర పాండుముదిరాజ్, మలక్‌పేట సత్యనారాయణగౌడ్, ఓంకార్‌గౌడ్ ఘనంగా సత్కరించారు.

వైభవంగా బోనాల ఉత్సవాలు జరుపుతాము

ఏకగ్రీవంగా ఎంపికైన ఉత్సవ కమిటీ సభ్యులు

హైదర్షాకోట్ గ్రామం బోనాల ఉత్సవ నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు కడారి జనార్ధన్‌రెడ్డి

నార్సింగి, జూన్ 25 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్ గ్రామంలో ఈ సారి బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు కడారి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దేవాలయంలో పుర ప్రముఖులంతా కలిసి బోనాల ఏర్పాట్లు, నిర్వాహణ, గాలిపోచమ్మ ఆలయ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం బోనాల ఉత్సవ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ చైర్మన్‌గా చేవెళ్ల యాదిరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా ప్రతాప్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కడారి జనార్ధన్‌రెడ్డి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆశాడ మాసంలో దశాబ్దాల తరబడి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వర్షాకాలం ప్రారంభంలో ప్రజలకు అంటు వ్యాధులు రాకుండా కాపాడాలని కోరుతూ పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా ముస్తాబు చేసిన బోనాలను అమ్మవారికి సమర్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, పుర ప్రముఖులు మల్లారెడ్డి, నర్సిహ్మారెడ్డి, రాజిరెడ్డి, కుమార్ యాదవ్, చంద్రప్రకాశ్‌గౌడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

గుట్ట పోచమ్మ బోనాలకు రూ.లక్ష అందజేత

షేక్‌పేట్‌లోని గుట్ట పోచమ్మ ఆలయ బోనాల కోసం లక్ష రూపాయలు అందజేసిన నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి దంపతులు

నార్సింగి, జూన్ 25 ప్రభాతవార్త : షేక్‌పేట లోని రెండేళ్లకోమారు జరుపుకునే గుట్ట పోచమ్మ దేవాలయ బోనాల వేడుకల నిర్వాహణ నిమిత్తం నిర్వాహకులకు నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి దంపతులు రూ.లక్షను అందజేశారు. ఆదివారం ఆలయానికి వెళ్ల మహిమాన్విత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రేఖ మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా గుట్ట పోచమ్మ అమ్మవారు నిలుస్తుందన్నారు. ఏటేటా అమ్మవారిని కొలిచే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతోనే నేను రాజకీయంలోకి అడుగు పెట్టానని, కౌన్సిలర్‌గా గెలుపొంది, మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపికయ్యానని తెలిపారు. అమ్మవారికి ముడుపులు చెల్లించుకొని, ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని రేఖ యాదగిరి వివరించారు.

నేటి నుంచి బండ్లగూడలో అండర్ వాటర్ టన్నెల్ అక్వేరియం ఎక్స్‌ఫో ప్రారంభం

నార్సింగి, జూన్ 25 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని జిఆర్‌కే ఫంక్షన్‌హాల్ పక్కన ఉన్న మైదానంలో నేటి నుంచి "అండర్ వాటర్ టన్నెల్ ఆక్వేరియం ఎక్స్‌ఫో" ప్రారంభమవుతుందని నిర్వాహకులు రాజారెడ్డి తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్‌ఫో షోను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దుబాయ్, సింగపూర్‌లలో ఉండే ఈ షోను కూకట్‌పల్లిలో ఏర్పాటు చేశామని, ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ప్రజల కోరిక మేరకు బండ్లగూడలో ఏర్పాటు చేశామని తెలిపారు. అండర్ వాటర్ ప్రదర్శనతో పాటు హానయండ్లూమ్ స్టాల్స్‌ను కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. రకరకాల చేపలు, తాబేళ్లు, జల చరాలు ఈ టన్నెల్‌లో ప్రదర్శించబడుతాయని, పిల్లలు, పెద్దలు అందరూ ఆస్వాదిస్తారని తెలిపారు.

బోనాలు, బతుకమ్మ విశ్వవ్యాపితం కావటం మనకు గర్వకారణం

మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

ధర్నాచౌక్, జూన్ 25, ప్రభాతవార్త: మన సంస్కృతికి, ప్రతీకగా నిలిచే బోనాలు, బతుకమ్మ పండుగలు విశ్వవ్యాపితంగా ప్రసిద్ధికెక్కటం మనకెంతో గర్వకారణమని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని జగదీష్ దేవాలయం వద్ద కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపును ఆయన పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన పండుగలను రాష్ట్ర పండుగలుగా ప్రకటించి, ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేస్తూ పండుగలను ఘనంగా జరుపుతున్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని కోరినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలిపారు. ఈనెల 22 న గోల్కొండలో బోనాలు ప్రారంభం అయ్యాయని, వచ్చేనెల 9న సికింద్రాబాద్ బోనాలు, 16 వ తేదీన పాతబస్తీలో బోనాలు జరుగుతాయని వివరించారు. బోనాలు ఘనంగా నిర్వహించేందుకు వివిధ దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయలు విడుదల చేసిందని, దేశంలో ఒక్క తెలంగాణలో మత్రమే ప్రైవేట్ దేవాలయాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నేతలు ఎం.ఎన్.శ్రీనివాసరావు, ఎడ్ల హరిబాబు యాదవ్, కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

కుమ్మరిసంఘం బోనాలలో పాల్గొన్న కార్మికనేత వి.శ్రీనివాసరెడ్డి: ప్రతి సంవత్సరం నిర్వహించుకునే ఆషాఢ మాసం కుమ్మరి సంఘం బోనాల ఉత్సవాలలో కార్మికనాయకుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని జగదీష్ మందిర్‌లో ప్రారంభమైన బోనాల ఉత్సవాలలో కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్.నగేష్, బోనాల కమిటీ ఛైర్మన్ ఎన్.శ్రీనివాస్, హనుమంతరావు శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వగోపి, సిరిగిరిశ్యాం, కార్తీక్‌యాదవ్, అంజు, శివ, మధు, వెంకటేష్, అమిత్, వంశీ, రాజేష్, త్రినాథ్ పాల్గొన్నారు.

రెండో విడత దళిత బంధు పథకం అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న యాదయ్యమాదిగ

సైఫాబాద్, జూన్ 25 ప్రభాతవార్త: దళిత బంధు పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పట్ల తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం హర్షం వ్యక్త

దేధీప్యమానంగా గ్రామ దేవతకు పూజలు

-రంగాపూర్‌లో పులకించిన భక్తజనం

-విందు, వినోదాలతో పండుగ వాతావరణం

నందిగామ జూన్25,ప్రభాతవార్త : నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా కోనసాగిన గ్రామ దేవత పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి.తెలంగాణ సంస్కృతి,సంప్రాదాయబధంగా జరిగిన ఈ వేడుకలతో ఊర్లో పండగ వాతావరణం నెలకొని ఆధ్యాతికతను చోటు చేసుకుంది.గ్రామపెద్దల ఆధ్వర్యంలో సత్యనిష్టతో జరిగిన ఈ వేడుకలకు రాజకీయ పార్టీలకతీతంగా ,కుల, మత వర్గ విభేదాలు పక్కన బెట్టి చిన్న,పెద్ద ,ముసలి ,ముతక వయోబేదం లేకుండా వేడుకలను ఆనందోత్సవంతో జరుపుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బ్యాండు మేళాలతో,పోతురాజు విన్యాసం మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మోరు తల్లికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామదేవతలు దీవెనలతో అందరికి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఐష్టఐశ్వరాలు,కల్గాలని ,సంపృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమని వేడుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా,శాంతి యుతవాతావరణంలో జరిగేలా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామయ్య చర్యలు తీసుకున్నారు.

త్వరలో గ్రామదేవతలకు పూజలు

సమావేశమైన గ్రామస్థులు,రాజకీయ ప్రముఖులు

బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామ మహిళలు

నందిగామ జూన్25,ప్రభాతవార్త : మండల కేంద్రమైన నందిగామలో గ్రామదేవతలకు శాంతి పూజలు నిర్వహించే కార్యచరణపై ఆదివారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.గ్రామంలో ఉన్న పురాతన కాలం నాటి,గ్రామదేవతల గుడులను కొత్తగా పున:నిర్మాణం చేయుటకు తీర్మాణించారు. ఈ మహాకార్యానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,షాద్‌నగర్ మాజీ ఎఎంసి చైర్మన్ నారాయణ రెడ్డి,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జిల్లెల బాల్‌రెడ్డి,తాండ్ర గోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,ఎంపిటిసి చంద్రాపాల్ రెడ్డి,కొమ్ము వెంకటయ్య,వార్డు సభ్యులు, ఈశ్వర్ యాదవ్,బి.శ్రీనివాస్‌రెడ్డి, గంగిశేట్టి, చెన్నయ్య, పలువురు రాజకీయ ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

4వ వార్డు సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకు ?

4వ వార్డులో రోడ్లపై మురుగునీరు చేరిన దృశ్యం

కీసర,జూన్25,ప్రభాతవార్తః మండల కేంద్రమైన కీసరలోని 4వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్ నిర్లక్ష్యం వహిస్తున్నారని వివిద కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి ఆదివారం మాట్లాడుతూ వార్డులో ఎన్నో సమస్యలు ఉన్నాయని సర్పంచ్‌కి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు.గ్రామంలోని వార్డులలో అవసరం ఉన్నచోట పనులు చేయకుండా గ్రామ పంచాయతీ తీర్మాణం లేకుండా అవసరం లేకున్నా సుమారు 6 లక్షల రూపాయల తో ఓ కాలనీలో అంతర్గత మురుగు కాలువ పనులను సర్పంచ్ చేయిస్తున్నారని వాపోయారు.దీనిపై పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.మురుగు కాలువ పనులు చేపట్టక పోవడంతో కాలనీలలో ఇండ్ల మద్య రోడ్లపై మురగు నీరు నిలిచి పందులు,దోమలకు నిలయంగా మారి ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు.కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అయిన పనులు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా పనులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు వార్డు ప్రజలతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

అంబేద్కర్ సేవలు మరువలేనివి : స్వప్న విజయ్‌రెడ్డి

అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యురాలు

కీసర,జూన్25,ప్రభాతవార్తః బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేనివని కీసర గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి అన్నారు.ఆదివారం అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో 73వ జ్ఞానమాల కార్యక్రమంలో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు.పేద విద్యార్దులకు ఉచిత అందిస్తానన్నారు.అంబేద్కర్ మహిళలకు సమాన హక్కులను ప్రత్యేక చట్టం,మహిళా రిజర్వేషన్ కల్పిచడం వల్లనే నేనే ఈరోజు వార్డు సభ్యురాలిగా గెలుపొంది ప్రజలకు సేవ చేయగలుగుతున్నారన్నారు.రాజకీయాల్లో ప్రతిరోజు ప్రజాసేవలో ఉంటూ వారికి అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొరుగు రవీందర్,జనరల్ సెక్రటరీ దాయర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు,బంటు శ్రీనివాస్,కోశాదికారి బొల్లి వీరేశం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

శంకర్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త: పలు ఫీడర్లలో చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఈ నెల 26 సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని శంకర్‌పల్లి విద్యుత్ ఆపరేషన్స్ ఏఏఈ టి.ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రగతినగర్, ప్రొద్దుటూరు, టంగటూరు, ఎల్వర్తి, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పుస్తెల తాడు దొంగిలించిన దొంగకు దేహశుద్ధి

శంకర్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త: మహిళ మెడ నుంచి పుస్తెలతాడు తెంపుకుని పారిపోతున్న దొంగను కొందరు యువకులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇందుకు సంబంధించి శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సునంద అనే మహిళ పని నిమిత్తం ఆదివారం శంకర్‌పల్లికి వచ్చింది. మార్కెట్‌లో మధ్యాహ్నం వెళుతుండగా రవీందర్ అనే దొంగ ఆమె మెడలోని మూడు తులాల పుస్తెలతాడు తెంపుకుని పరారయ్యాడు. అది చూసిన కొందరు యువకులు దొంగను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్తంభాలు ఏర్పాటు చేయిస్తున్న కౌన్సిలర్

వార్డు సమస్యల పరిష్కారానికి కృషి : కౌన్సిలర్

కొత్తూర్, జూన్ 25, ప్రభాతవార్త : వార్డు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కొత్తూర్ 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్ తెలిపారు. మున్సిపల్‌లోని అనేక మందికి సహాయ సహకారాలు అందిస్తూ మేము సైతం అంటూ ప్రజల్లో ఆధరణ పొంది తనకంటూ ముద్ర వేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ కొద్దిరోజుల క్రితం 6వ వార్డు భవానినగర్‌వాసులు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యాదేవేందర్, విద్యుత్ అధికారుల సహాయంతో నూతన స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఆ స్తంభాలకు ఆదివారం కౌన్సిలర్ హేమాదేవేందర్ తన సొంత ఖర్చులతో వైర్లకు సంబంధించిన సామాగ్రిని ఏర్పాటు చేసి విద్యుత్ స్తంబాలకు వైర్లను ఏర్పాటు చేయించారు. దీంతో విద్యుత్ సమస్య తీరిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించిన కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ అభివృద్ధియే లక్ష్యంగా నిధులిస్తున్న కేంద్ర ప్రభుత్వం

మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

షాబాద్, జూన్ 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక నిధులను కేటాయిస్తూ పనిచేస్తుందని బీజేపీ నాయకులు మన్మరి గ్రామ సర్పంచ్ సుహాసినిసత్యనారాయణ తెలిపారు. ఆదివారం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండల పరిధిలోని మన్మరి గ్రామంలో భూత్ అధ్యక్షులు గడ్డమీది రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... దేశం అభివృద్ధి, నిరుపేద ప్రజల సంక్షేమమే మోడీ లక్ష్యమన్నారు. 9సంవత్సరాలుగా మోడీ నాయకత్వంలో సుపరిపాలనా, నిరుపేదల సంక్షేమ పథకాలు ఇంటింటికి ఎలా అందాయో గ్రామస్థులకు సవివరంగా వివరించారు. అదేవిధంగా మోడీ అంత్యోదయ స్ఫూర్తితో అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని, తెలంగాణ అభివృద్ధియే లక్ష్యంగా నిధులిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు ఒకటేనని, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయం బీజేపీ ఒక్కటే అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారం వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని ప్రజల నుండి వస్తున్న మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపాల్,జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్, శంకరయ్య, నాగేష్, సురేష్, శ్రీకాంత్, చింటు, రమేష్, మహేందర్, రాజు తదితరులు ఉన్నారు.

క్రీడాకారులు మరింత స్ఫూర్తిని కనబరిచి భవిషత్తులో రాణించాలి : జడ్పీటిసి



పెద్దేముల్ క్రికెట్ టీం సభ్యులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దేముల్, జూన్ 25, ప్రభాతవార్త: క్రీడాకారులు మరింత స్ఫూర్తిని కనబరిచి భవిషత్తులో రాణించాలని జడ్‌పిటిసి దారాసింగ్ ఆకాంక్షించారు. తాండూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పిఎంఆర్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్‌లో పెద్దేముల్ క్రికెట్ టీం అనూహ్య విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ క్రికెట్ టీం సభ్యులను కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి ధారాసింగ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానిసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అంతేడాకుండా క్రీడలతో స్నేహ సంబందాలు బలపడతాయని అన్నారు. ప్రస్తుతం పెద్దేముల్ క్రికెట్ టీం నియోజకవర్గంలో విజయ కేతనం ఎగురవేసిందని, భవిషత్తులో మరింత స్ఫూర్తిని కనబరిచి జిల్లా స్థాయిలో రాణించాలని అన్నారు. టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, న్యాయవాది ఎల్లారెడ్డి,మాజీ యంపిటిసి డాక్టర్ రమేష్, సీనియర్ నాయకులు డివై నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను దూషించిన ఎమ్మెల్సీ కౌషిక్‌రెడ్డిని శిక్షించాలి

మేడ్చల్‌లో ముదిరాజ్ సంఘం నాయకుల డిమాండ్

మేడ్చల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

మేడ్చల్, జూన్ 25. ప్రభాతవార్త ః ముదిరాజ్‌లను కించపరిచే విదంగా మాట్లాడిన కౌషిక్‌రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించి, పార్టీ నుండి కూడ వెలివేయాలని మేడ్చల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పుట్నాల బుజంగం ముదిరాజ్ డిమాండ్ చేశాడు. ఎమ్మెల్సీ కౌషిక్‌రెడ్డి మాటలను ఖండిస్తూ మేడ్చల్ పట్టణంలో ముదిరాజ్ సంఘం నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు సంబందం లేని విషయంలో కులాన్ని టార్గెట్ చేస్తూ ముదిరాజ్‌ను చెప్పుకోలేని పదజాలంతో దూసించిన కౌషిక్‌రెడ్డి మాటలడటం హేయమైన చర్య అని అన్నాడు. ఇలాంటి దుర్భాషలాడిన అతనిని పార్టీ నుండి ఎమ్మెల్సీ పదవి నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని, భవిష్య త్‌లో ఎవరూ కులాన్ని దూషించినా ఊరుకునేది లేదని అన్నాడు. ఇలాంటి ఘటనలను ఖండించాలని, మరెవరూ ఇలాంటివి పూనుకోకుండా ఉండాలంటే కౌషిక్‌రెడ్డిపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశాడు. అనంతరం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో కౌషిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. మండల సంఘం సభ్యులు బాలమల్లేష్ ముదిరాజ్, రవి ముదిరాజ్, పోచయ్య ముది రాజ్, శంకర్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, నర్సింహ ముదిరా జ్ తదితరులు పాల్గొన్నారు.

కౌషిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

కౌషిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలి

శంకర్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త: ముదిరాజ్ కులానికి చెందిన జిఎస్ఆర్ యూట్యూబ్ ఛానల్ వీడియో గ్రాఫర్ అజయ్ ముదిరాజ్‌ను విధులకు ఆటంకపర్చి కెమెరా గుంజుకోవడమే కాకుండా ముదిరాజ్ జాతిని కులం పేరుతో కించపర్చిన కౌషిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని ముదిరాజ్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఆదివారం శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్సీ కౌషిక్‌రెడ్డిపై చట్టపరమై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ నెల 22న హుజురాబాద్ నియోజకవర్గంలో మున్సిపల్ సిబ్బంది అమరవీరుల స్థూపం కూల్చివేత సందర్భంగా ఒక మహిళ కౌషిక్‌రెడ్డితో సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తుండగా, ఆ అంశాన్ని వీడియో తీస్తుండగా అజయ్ ముదిరాజ్‌పై దౌర్జన్యం చేసి కొట్టాడని వారు ఆ ఫిర్యాదులో తెలిపారు. బూతులు తిట్టి, కొట్టడమే కాకుండా యావత్ ముదిరాజ్ జాతిని కించపర్చిన కౌషిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో శంకర్‌పల్లి మండల ముదిరాజ్ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ యువత అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్, నాయకులు మైసయ్య ముదిరాజ్, మాజీ ఎంపిటిసి మల్లేశం ముదిరాజ్, నర్సింహులు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ముదిరాజ్ సంఘం నాయకులు

కొడంగల్ రూరల్, జూన్ 25 (ప్రభాతవార్త) ః ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముదిరాజ్‌లలను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే ఎమ్మెల్సీ పదవీ నుంచి బర్తరఫ్ చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు బాల్‌రాజ్, బి.వెంకటయ్య, కూరవెంకటయ్య, కిష్టప్ప, కుర్మయ్య తదితరులు డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలకు నిసనగా అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు పాడికౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవీ నుంచి, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజీవ్

తట్టెపల్లిలో సీసీ రొడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

పెద్దేముల్, జూన్ 25, ప్రభాతవార్త: తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే.సంజీవ్ అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఎస్‌డిఎఫ్ నిధులతో పెద్దేముల్ మండలం తట్టెపల్లిలో రూ.4.50 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కే.సంజీవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. గత నలభై ఏళ్ళుగా జరగని అభివృద్ధి నాలుగేళ్లలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసి చూపించారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి శంకర్, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, సీనియర్ నాయకులు అంజప్ప, ఖదీర్, కే.నర్సిములు, జగన్, కే.నగేష్, వర్క్ ఇన్స్పెక్టర్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

భగవంతుని ఆశీస్సులతో ఎమ్మెల్యే సురక్షితం

మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి

మంబాపూర్ దేవాలయం ముందు పూజలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

పెద్దేముల్, జూన్ 25, ప్రభాతవార్త: భగవంతుని ఆశీస్సులు, తాండూరు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి కారు ప్రమాదంలో సురక్షితంగా బయటపడ్డారని మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేకు పెను ప్రమాదం తప్పడంతో ఆదివారంపెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై భగవంతుని కరుణ కటాక్షాలు,ప్రజల ఆశీర్వాదాలు ఉండటంతో ఆయనకు ఎటువంటి ప్రమాదం జరగలేదని అన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు జీవించి ప్రజాసేవకు అంకితం కావాలని అన్నారు. సర్పంచ్ ఆర్.శ్రావన్, నాయకులు ముదిని రాములు, సంగెం వెంకటయ్య, తాడి అంజి,శివారెడ్డి, టి.రాములు, మారుతి, మహిపాల్,వై.బాలప్ప, డి,గోపాల్‌రెడ్డి, సంగెం చంద్రు, మంగలి పాండు, రాములు, తిమ్మగల్ల బాలప్ప, ఏసు తదితరులు పాల్గొన్నారు. పెద్దేముల్‌లో శివాలయంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సి.రంగయ్య,గ్రామ కమిటి అధ్యక్షుడు దివ్రెసాద్, రవి, మాణిక్యం, రమేష్‌గౌడ్, నర్సిములు గౌడ్, క్రిష్ణ, నాగప్ప తదితరులు పూజలు నిర్వహించారు.

గ్రామ దేవతల ఆలయ నిర్మాణాలకు భారీ ఎత్తున విరాళాల సేకరణ

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 25, ప్రభాత వార్త: పోచారంలో గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి మోత్కుపల్లి రవీందర్‌రెడ్డి ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేసినట్లు బీఆర్ఎస్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు బద్దం జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామ దేవతల నిర్మాణ కమిటీ సమావేశంలో రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో దాదాపు రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గ్రామ దేవతలు అయిన గడి మైసమ్మ, మహాంకాళమ్మ, పోచమ్మ, ఈదమ్మ ఆలయాల నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి గ్రామస్తులైన సామల యాదిరెడ్డి ఐదు లక్షలు, బద్దం రామకృష్ణారెడ్డి రెండున్నర లక్షలు, ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, మోత్కుపల్లి దామోదర్ రెడ్డి రెండున్నర లక్షలు, ఎం లక్ష్మారెడ్డి లక్షా 11 వేలు, మెట్టు మహేందర్ రెడ్డి లక్షా 11 వేలు, ఆకిటి సుధీర్‌రెడ్డి లక్షా 11 వేల రూపాయలు గ్రామదేవతల ఆలయ నిర్మాణాలకు విరాళాలు అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ నాయకులు సామల బుచ్చిరెడ్డి, శ్రీశైలం గౌడ్, బాల్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

వరంగల్ ఎన్ఐటిలో ప్రాజెక్టుపై శిక్షణ పూర్తి చేసిన విద్యార్థిని ఉమాదేవికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న ఎన్ఐటి శిక్షకులు

జాతీయ స్థాయిలో సత్తా చాటనున్న చేవెళ్ల గురుకుల విద్యార్థి

మొయినాబాద్, జూన్ 25 ప్రభాతవార్త: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల చేవెళ్ల పాఠశాల గైడ్ టీచర్లు శ్వేత, సత్విందర్ కౌర్ సహకారంతో విద్యార్థి ఉమాదేవి రూపొందించిన ప్లాస్టిక్ ఈటింగ్ ఎడిబుల్ మఖ్రూమ్ (ప్లాస్టిక్ తినదగిన పుట్టగొడుగులు) అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. జూలై చివరి వారం, లేదా ఆగస్టు మొదటి వారంలో ఢిల్లీలో నిర్వహించే ఈ జాతీయ స్థాయి పోటీలో చేవెళ్ల విద్యార్థి విద్యార్థి ఉమాదేవి తన సత్తా చాటనున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, కొత్త ఆవిష్కరణలు చేసే దిశగా ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే ఇన్‌స్పైర్ మనక్ అనే కార్యక్రమంలో ఇప్పటికే ఈ ప్రాజెక్టు జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటింది. ఈ ప్రయోగాన్ని జాతీయ స్థాయిలో మరింత అద్భుతంగా ఆవిష్కరించేందుకుగాను ఈ నెల 22, 23 తేదీల్లో వరంగల్‌లోని ఎన్ఐటిలో ప్రాజెక్టును మరింత మెరుగ్గా తీర్చిదిద్దడంలో శిక్షణ ఇచ్చారు. సాధారణంగా కనిపించే లేత గోధుమ పుట్టగొడుగులు ప్లాస్టిక్‌ను తినగలదు. దీనికి ఆక్సిజన్ అవసరం లేదు. పెస్తలోషిస్, ఓయేస్టర్ అనే ఈ జాతి పుట్టగొడుగులు పర్యావరణంలోని ప్లాస్టిక్ వల్ల జరిగే కాలుష్యాన్ని నియంత్రించడంలో ఎంతగానో దోహదపడతాయి. జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో 60 ప్రయోగాలను ఎంపిక చేసి వాటిని రాష్ట్రపతి ముందు ప్రదర్శించి పేటెంట్ హక్కులు ఇస్తారని, వాటిలో చోటు సంపాదించడమే ప్రస్తుతం తమ లక్ష్యమని ఈ ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థి ఉమాదేవి తెలిపారు. ఎన్ఐటి, గైడ్ టీచర్లు, ఆర్‌సిఓ డా.శారదా వెంకటేష్ సూచనలతో ప్రయోగాన్ని మరింత ఉన్నతీకరించి తన లక్ష్యం చేరుకుంటానని ధీమా వ్యక్తం చేసింది.

గ్రామ కమిటీలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : బాల్‌రాజ్

నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న బాల్‌రాజ్, తదితరులు

షాద్‌నగర్, జూన్ 25, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలంలో ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిటీలు వేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఫరూక్‌నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మిద్దె యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండల నరేష్, ఉపాధ్యక్షులుగా కోట శ్రీకాంత్, ఎస్సీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పుడుగుర్తి గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోట రిక్కీ కృష్ణయ్

అట్టహాసంగా ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం

శుభప్రద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాల అందజేత
ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ అధికార భాషా అధ్యక్షురాలు

సమావేశంలో మాట్లాడుతున్న శుభప్రద్‌పటేల్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూర్‌లో భుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. తాండూర్ పట్టణంలోని సల్లా గార్డెన్‌లో జరిగిన కార్యక్రమానికి తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు సన్మానించి ప్రతిభ పురస్కారాలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి తెలంగాణా అధికార బాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి హాజరైయ్యారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతు శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. తెలంగాణా ఉద్యమంలో శుభప్రద్‌పటేల్ చేసి ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అటు ట్రస్ట్ చెర్మేన్ శ్రీవాణీ మాట్లాడుతు తాండూర్ నియోజకవర్గంలో తమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పదో తరగతి, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతిభ పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు. మరో వైపు రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతు విద్యార్థులకు విద్యతో పాటు విలువలు ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ప్రణాళిక, సన్నద్ధత, అభిరుచి, అంకితభావం, పరిపూర్ణత అనే ఐదు అంశాలను తప్పకుండా పాటించి తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్య సాధనకు అవరోధాలను పట్టుదలతో అధిగమించాలన్నారు. ప్రతిభ పురస్కారాలతో ప్రోత్సహం అందుకున్న విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. విద్య జ్ఞానాన్ని ఇస్తుందని, జ్ఞానం సంస్కారాన్ని, సంస్కారం వ్యక్తిత్వ వికాసం, సమాజ వికాసానికి తోడ్పడుతుందని అమన పేర్కొన్నారు. మరోవైపు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతు తాండూర చరిత్రలోనే ఇంత పెద్ద ప్రతిభ పురస్కారాలు అందజేయడం ఇదే తొలిసారి అన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతి ప్రదానం చేయడం వల్ల శుభప్రద్ పటేల్‌కు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాండూర్ మొన్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, తాండూర్ జడ్పీటీసీ మంజుల, పెద్దేముల్ జడ్పీటీసీ ధారాసింగ్, బషీరాబాద్ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, యాలాల్ జడ్పీటీసీ సంధ్యారాణీ, కౌన్సిలర్స్ సోమశేఖర్, నర్సిములు, శుభప్రద్‌పటేల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్‌చెర్మేన్ శ్రీనివాస్, సభ్యులు, తాండూర్ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, స్థానిక ప్రజాప్రతినిధులు, శుభప్రద్‌పటేల్ యువసేన సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ చేరిన కాంగ్రేస్ నాయకులు

కొడంగల్‌లో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, జూన్ 25 ప్రభాతవార్త : కొడంగల్‌లో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు ప్రారంభమైయ్యాయి. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ మండలోని రావులపల్లి, దౌల్తాబాద్ మండలాలకు చెందిన కాంగ్రేస్, బీజేపీ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలతో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణా చేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి రెండు సార్లు అధికారాన్ని అప్పగించిన ప్రజలు తిరిగి మూడో సారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. కొడంగల్‌లో గతంలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని, తాను ఎమ్మెల్యే నాలుగున్నర ఏళ్ళ కాలంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరీ చేయించి అభివృద్ధి చేశానని చెప్పుకొచ్చారు. గతంలో కాంగ్రేస్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి కొడంగల్ అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని, ఏనాడు గ్రామాల్లో పర్యటించిన దాఖలాలు లేవని, అలాంటిది తాను ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటూ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నాని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోసారి ప్రజలను మోసగించేందుకు కాంగ్రేస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని వారి అటలు సాగవని తిరిగి ఈ సారి ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఖంగుతినడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కొడంగల్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలు తగవు
-తాండూర్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

తాండూర్, జూన్ 25 ప్రభాతవార్త: ముదిరాజులపై అనుచిత వాఖ్యలు చేసినందుకు గాను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి తాండూర్ ముదిరాజులు ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఆదివారం తాండూర్ ముదిరాజు యువజన సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని కాళికాదేవి ఆలయం నుంచి ఇందిరా చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం చౌరస్తాలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు ముదిరాజుల పట్ల అనుచిత వాఖ్యలకు పాల్పడిన పాడి కౌశిక్‌రెడ్డిని సీఎం కేసీఆర్ వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసు కోవాలని కోరారు. లేదంటే ముదిరాజుల తడాఖా ఏంటో చూపిస్తా మని హెచ్చరించారు. అనంతరం పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీసీ కన్వీనర్ రాజ్‌కుమార్ కందుకూరి, జిల్లా ముదిరాజు యువజన సంఘం అధ్యక్షులు లొంక నర్సిములు, తాండూరు నియోజకవర్గ ముదిరాజు యువజన సంఘం అధ్యక్షులు ఎస్పీ రవికాంత్, పట్టణ ముదిరాజు యువజన సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి రాము, సంఘం మండల అధ్యక్షులు జగదీష్, యాలాల మండల సంఘం అధ్యక్షులు హనుమంతు, బాతుల భీమ శంకర్, అశోక్, దోమకృష్ణ, టిల్లు, రమేష్, బసంత్‌లతో పాటు ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

రైతుబంధుకు దరఖాస్తులు చేసుకోవాలి
పీఎసీఎస్ డైరెక్టర్ స్వరూప శ్రీనివాస్

యాచారం, జూన్ 25 ప్రభాతవార్త : 2023-24 వానాకాలం సీజన్‌కు రైతుబంధు పథకానికి రైతులు దరఖాస్తులు చేసుకోవాలని పీఎసీఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ తెలిపారు. 18 జూన్, 2023 వరకు కొత్తగా పాస్ పుస్తకాలు తీసుకున్న రైతు లు, ధరణి ఆన్‌లైన్‌లో డిఎస్ అయిన వారు, ఒక్కసారి కూడా రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని రైతులు వానాకాలం రైతుబంధు పథకానికి సంబంధించిన సంబంధిత ఏఈవోలకు దరఖాస్తులను ఈ నెల 30వ తేదీలోగా అందజేయాలన్నారు. ఇంతకు ముందు రైతుబంధు లబ్ది పొందుతున్న వారు ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుబంధులో సమస్యలు ఉత్పన్నమైతే మండల వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. కొత్తగా పాస్ పుస్తకాలను పొందిన రైతులు దరఖాస్తు, భూమి పాస్ బుక్ జీరాక్స్, డిఎస్ పేపర్, ఆధార్, బ్యాంకు పాస్‌బుక్ జీరాక్స్ ప్రతులను అందజేయాలన్నారు. సందేహాలుంటే ఆయా మండలాల వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

అమ్మవారికి బోనం సమర్పణ

చిన్నశంకరంపేట, జూన్ 25, ప్రభాతవార్త: ఆలయాలు మానసీక ప్రశాంతతకు నిలయాలని మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఆదివారం స్వగ్రామమైన కొర్విపల్లిలో తన తండ్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిర్మించిన అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు రంగారావు, గణేష్, మల్లేష్, సుభాష్, చంద్రబోస్, విశాల్, నిఖిల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు రహదారి నిబంధనలు పాటించాలి

పెద్దశంకరంపేట, జూన్25 ప్రభాతవార్త: ప్రజలు రహదారి నిబంధనలను పాటించాలని ఎస్ఐ బాలరాజు, కేఎన్ఆర్ఎస్‌పీఎల్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేఎన్ఆర్ ఎస్‌పీఎల్ ఆధ్వర్యంలో కమలాపూర్‌లో ప్రజలకు రోడ్డు నిబంధనలపై కల్పిం చారు. జాతీయ రహదారిపై ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు. రాంగ్‌రూట్లో ప్రయాణించొద్దని, పశువులను రోడ్లపైకి వదలొ ద్దని, ఏదైనా ప్రమాదం జరిగితే 1033కి సమాచారం అందించాలన్నారు. కార్య క్రమంలో సర్పంచి కుంట్ల రాములు, ఎంపీటీసీ స్వప్న రాజేష్, మేనేజర్ మహమ్మద్ ఖాజా మోయినోద్దీన్, హైవే సిబ్బంది పాల్గొన్నారు.

చత్రపతి సాహుమహారాజ్ జయంతిని జరపాలి

ఘట్‌కేసర్, జూన్ 25, ప్రభాతవార్త: సబండ వర్గాల రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహుమహారాజ్ జయంతిని సోమవారం నిర్వహించాలని పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి 115వ వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చెన్నప్పగారి రామయ్య, ప్రధానకార్యదర్శి బొర్ర రవికాంత్, సభ్యులు నందు పటేల్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు సిద్దించాయని, రాజ్యాంగస్ఫూర్తిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగపీఠికపై అందరూ ప్రమాణం చేశారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజర్వేషన్ల పితామహుడు చ త్రపతి సాహుమహారాజ్ 149వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చత్రపతి సాహుమహారాజ్ 1894 నుంచి 1922 వరకు కొల్హాపూర్ సింహాసనాన్ని 28 సంవత్సరాలు పరిపాలించి చరిత్రలో మొదటిసారిగా బలహీనవర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు సృష్టించాడని పేర్కొన్నారు. బాల్య వివాహాలను ఆపే ప్రయత్నాలు చేయడంతో పాటు 1917లో వితంతువు పునర్వివాహ చట్టాన్ని అమలు చేశాడని అరుణ్‌కుమార్ వివరించాడు.

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రామయ్య, రవికాంత్, పీబీఐ జిల్లా కన్వీనర్ అరుణ్‌కుమార్, సభ్యులు

మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి అంతిమ లక్ష్యమని అంబేద్కర్ మాటలను నితిన్ సూక్తిగా చెప్పాడు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు తోక బాలయ్య, అనిల్‌కుమార్, మల్లేశ్, భరత్, యశ్వంత్, విజయ్, అనుష్, వెంకటేశ్వరావు, రూపేష్‌కుమార్, తోల మల్లేశ్, కృష్ణంరాజు, నిఖిల్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు..మందుల పంపిణీ

వైద్యశిబిరంలో రోగులకు మందులు అందజేస్తున్న వార్డుసభ్యులు (వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపిటీసీ భాస్కర్‌రెడ్డి)

ఘట్‌కేసర్, జూన్ 25, ప్రభాతవార్త: చౌదరిగూడలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య శిభిరం నిర్వహించారు. వెంకటాపూర్‌లోని నీలిమ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది దాదాపు 700 మంది రోగులకు బీపీ, మధుమేహం తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. శిభిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, అబ్స్టెట్రిక్స్, గైనకాలజీ, పీడీయా ట్రిక్స్, పల్మొనాలజీ సేవలు అందించగా వైద్యం కోసం ఉదయం నుంచే వివిధ కాలనీల నుంచి ప్రజలు వచ్చి బారులు తీరారు. ప్రజాప్రతినిధులు వైద్య పరీక్షలు చేయించుకొని శిభిరాన్ని ప్రారంభించగా వారి చేతుల మీదుగా రోగులకు మందులు పంపిణీ చేశారు. చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ శిభిరాన్ని ప్రారంభించగా పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి విచ్చేసి శిభిరాన్ని సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు మంచాల సుధాకర్, రడమల్ల బోజిరెడ్డి, మంద స్వామిదాస్, పాలడుగు అరుంధతి, నీలిమ ఆసుపత్రి సీఈఓ నీలిమ, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, నాయకులు పులకంటి రాజశేఖర్‌రెడ్డి, బిలకంటి దావిద్‌రెడ్డి, పాలడుగు సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి జడ్పీటిసి అభినందన.. ఆర్థిక సహాయం

కడ్తాల్, జూన్ 25 ప్రభాతవార్త : ఆల్ ఇండియా నీట్ పరీక్షలో 798 ర్యాంక్ సాధించిన గాన్గుమార్ల తండాకు చెందిన అంగోతు రాకేష్‌కు స్థానిక కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ పూలమాల వేసి శాలువాతో సన్మానించి జర్పుల రాధాకృష్ణ మో మోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా 5 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించి అనందించారు. అదేవిధంగా గాన్గుమార్ల తండా వార్డు సభ్యులు సభావత్ శ్రీను 5 వేలు, గోవిందాయపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ నేతవత్ గణేష్ 5 వేలు అందజేవారు. ఒక గిరిజ తెగకు చెందిన వ్యక్తి ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంక్ సాధించడం గొప్ప విషయమని ఇలాగే రాబోయే కాలంలో బడుగు బలహీన వర్గాల నుండి అనేక స్థాయిలలో ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచిపేరు తేవాలని అదేవిధంగా వారి జీవితంలో ఉన్నత ఉద్యోగాలు సాధించి అందరికి ఆదర్శంగా ఉండాలని జడ్పీటిసి దశరథ్‌నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లచ్చిరాంనాయక్, ఎంపిటిసి ప్రియ రమేష్, సర్పంచ్‌ల సులోచన సాయిలు, నాగమణి, వెంకోబా రంగారెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లక్పతి నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యనాయక్, నవీన్, పాండునాయక్, సక్రునాయక్, లక్ష్మణ్‌నాయక్, కాలేశ్రీను, కిషన్, బాలునాయక్ పాల్గొన్నారు.

నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

పట్టాభూమిని ప్రభుత్వ భూమిగా మార్చిన 'ధరణి'

గుమ్మడిదల, జూన్ 25, ప్రభాతవార్త: జిల్లా, మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పట్టా భూమిని ఏకంగా ప్రభుత్వ భూమినిగా మార్చిన ధరణితో గుమ్మడిదల మండలం అనంతారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 173లో 59 ఎకరాలు, 174లో 110 ఎకరాల రైతుల భూములు ధరణి వెబ్‌సైట్‌లో గ్రామ రైతుల పట్ల దరిద్రంగా మారిందని బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సుమారు 55 సంవత్సరాల నుండి అనంతారం గ్రామ పరిధిలోని రైతుల పట్టా భూమి అయినటువంటి భూమిని ఏకంగా ధరణి వెబ్‌సైట్‌లో ప్రభుత్వ భూమిగా చూపించే విధంగా రెవెన్యూ అధికారులు నమోదు చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీజిఆర్ ట్రస్ట్ ఛైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండలం అనంతారం గ్రామానికి చెందిన పైన తెలిపిన సర్వే నంబర్‌లో గల భూమిని రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల పట్టాభూమి ప్రభుత్వ భూమిగా ధరణి వెబ్‌సైట్‌లో వచ్చే విధంగా చేయడం పట్ల జిల్లా, మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముమ్మాటికి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సామాన్య రైతులు ఇబ్బందులు పడే విధంగా చేస్తున్నారని వారిపై మండిపడ్డారు. ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నా రైతులకు గత ప్రభుత్వాలు పట్టాదారు పాస్ బుక్కులు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకేరోజు ధరణి వెబ్‌సైట్ ద్వారా క్రయవిక్రయాలు చేసుకునే విధంగా రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టినప్పటికీ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ సారధ్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హయంలో రైతుల పక్షాన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ కొంతమంది రెవెన్యూ శాఖ అధికారుల వల్ల ప్రభుత్వం అబ్బాస్‌పాలు అవుతుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా త్వరలో చర్యలు చేపట్టే విధంగా పని చేయిస్తామని రైతులకు భరోసా కల్పించారు రైతులు పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు కన్నీరు పెడితే దేశానికి అరిష్టమని అందుకే కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా, మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. వెంటనే సంబంధిత రెవెన్యూ యంత్రాంగం సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టే విధంగా ఎమ్మెల్యే సబంధిత రెవెన్యూశాఖ అధికారులకు లోపాలను సరిచేసే రైతులకు సరైన న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.

మున్సిపల్ చైర్మన్ పబ్లిక్ రోడ్డు కబ్జా
ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

పటాన్‌చెరువు, జూన్ 25, ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండు రంగారెడ్డి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 574, 575, 578లలో 30 ఫీట్ల పబ్లిక్ రోడ్లను కబ్జా చేసి గేటు పెట్టుకున్నారని, ఏప్రిల్ 24న జిల్లా కలెక్టర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, మెట్రోపాలిటన్ కమిషనర్, హెచ్ఎండిఏ ఎన్ఫోర్స్మెంట్, ప్లానింగ్ ఆఫీసర్ శంకర్‌పల్లి, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్లకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగిందని సామాజిక కార్యకర్త, న్యాయవాది వి.రవికృష్ణ తెలిపారు. నేటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. అంతకుముందు ట్విట్టర్ వేదికగా అధికారుల అఫిషియల్ అకౌంట్స్‌ని ట్యాగ్ చేస్తూ ఈ మెయిల్ ఐడి ద్వారా పై పేర్కొన్న అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కానీ ఎటువంటి స్పందనలేకపోవడంతో ఒక సామాజిక కార్యకర్తగా హైకోర్టులో రిప్పిటిషన్ డబ్ల్యూపి నెంబర్ 14737/2023 వేయడం జరిగిందన్నారు. హైకోర్టు జూన్ 20వతేదీన సంబంధిత అధికారులను తక్షణమే విచారణ జరిపి ఇన్స్పెక్షన్ చేసి నాలుగు వారాల లోపు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చట్టాలను గౌరవిస్తారో లేక రాజకీయ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతారో వేచిచూడాల్సిన పరిస్థితి ఉందన్నారు.

బసవేశ్వర జయంతోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

సదాశివపేట, జూన్ 25, ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీన సంగారెడ్డిలో శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యువ మహోత్సం, శ్రీమహాత్మా బసవేశ్వర జయంతోత్సవాలకు హాజరు కావాలని వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాస్ ఆదివారం జిల్లాలోని ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందచేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ధనసిరి పీఠాధిపతి శివశ్రీ వీరయ్యస్వామి శివాచార్య, బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వర మహాస్వామి, తంగడపల్లి పీఠాధిపతి శివయోగి శివాచార్యులకు ఆహ్వాన పత్రికలు అంద చేసినట్లు అనిమిశెట్టి జయప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, జిల్లా గౌరవ సలహాదారు చీల మల్లన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు..

రామచంద్రాపురం, జూన్ 25, ప్రభాతవార్త: ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై ఆయా పార్టీల నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదులనాగులపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రభుము దిరాజ్ ఆధ్వర్యంలో వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు శంషాబాదవ్ రవి, రాజు, రాములు, భిక్షపతి, అర్జున్, బాబు, ప్రభు తదితరులు బిఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్ నాయకత్వంలో బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, 14వ వార్డు అధ్యక్షులు లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ విఠల్, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సదాశివపేట, జూన్ 25, ప్రభాతవార్త: ముదిరాజ్‌లను అవమానపర్చేలా వ్యవహరించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ముదిరాజ్ సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం దహనం చేశారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ఆదేశాల మేరకు సంగారెడ్డి మండల కన్వీనర్ యాదగిరి ఆధ్వర్యంలో ఇస్మాయిల్‌ఖాన్‌పేట్ చౌరస్తాలో మండలంలోని ఆయా గ్రామాలనుంచి ముదిరాజ్‌లు పెద్దసంఖ్యలో చేరుకుని కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ